
అవినీతిపై అక్షర సమరం

# మన అంకుశం

సంచలన | సాయంకాలం | దినపత్రిక

ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 234 | గురువారం 10 ఏప్రిల్ 2025 | పేజీలు : 4 | వెల : 3/-




## యంగ్ ఇండియా స్కూల్

# నా బ్రాండ్



- దేశ భవిష్యత్తు తరగతి గదిలో ఉంది..
- దేశంలో ఉన్న గొప్ప వర్సిటీలు నెహ్రూ స్థాపించినవే
- పోలీసు శాఖపై తనకు స్పష్టమైన ఆలోచన ఉంది
- "16 నెలలైనా బ్రాండ్ ఎందుకు సృష్టించుకోలేదని నన్ను కొందరు అడుగుతున్నారు
- యంగ్ ఇండియాలో చదువు, ఉపాధే నా బ్రాండ్
- కొందరు ఉద్యమ నేతలం, తెలంగాణ ప్రదాతలమని అనుకుంటున్నారు
- యంగ్ ఇండియా స్కిల్ వర్సిటీని స్థాపించాం

**హైదరాబాద్**

తెలంగాణలో పోలీసులకు యంగ్ ఇండియా స్కూల్ అత్యంత ముఖ్యమైందని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పుకొచ్చారు. ఎన్నికల మేనిఫెస్టోలోనే పోలీస్ స్కూల్ అంశాన్ని పొందుపరిచామని తెలిపారు. ఎడ్యుకేషన్, ఎంప్లాయిమెంట్ అనేది తమ బ్రాండ్ అని అన్నారు. సైనిక్ స్కూల్‌కు ధీటుగా పోలీస్ స్కూల్‌ను తీర్చి దిద్దాలని స్పష్టం చేశారు. రంగారెడ్డి జిల్లా మంచిరేవులలో ఆయన యంగ్ ఇండియా పోలీసు స్కూల్‌ను సీఎం రేవంత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ.. పోలీసు శాఖపై మాకు స్పష్టమైన ఆలోచన ఉంది. దేశంలో ఉన్న గొప్ప వర్సిటీలు నెహ్రూ స్థాపించినవే. 16 నెలలైనా బ్రాండ్ ఎందుకు సృష్టించుకోలేదని నన్ను కొందరు అడుగుతున్నారు. యంగ్ ఇండియాలో చదువు, ఉపాధే నా బ్రాండ్. దేశానికే దార్శనికుడు పీవీ నరసింహారావు. యంగ్ ఇండియా స్కిల్ వర్సిటీని స్థాపించాం. - మిగతా3లో



## మరో కొత్త పథకం..

## రైతులకు సర్కార్ గుడ్ న్యూస్

- రైతులందరికి నాణ్యమైన విత్తనాలను అందించడమే లక్ష్యం
- సుమారు 40, 000 మంది రైతులకు, 2500 నుంచి 3000 క్వింటాళ్ల నాణ్యమైన విత్తనాలు పంపిణీ
- గత నెలలో కురిసిన వడగళ్ల వానకు నష్టపోయిన రైతులకు పంట నష్టం



## ఉపప్రధానిగా

## నితీశ్ కుమార్

- ఎన్డీయేకు నితీశ్ చేసిన సేవలు వెలకట్టలేనివన్న అశ్విని కుమార్ చౌబే
- సంకీర్ణ ప్రభుత్వంలో ఆయన కీలక పాత్ర పోషిస్తున్నారని వ్యాఖ్య
- ఆయన సేవలను గుర్తించి పదవి ఇవ్వాలని వ్యాఖ్య

## పబ్లిసిటీ కాదు బాబూ..

# మేలు ముఖ్యం

- "ఆక్వా రైతుల పెట్టుబడిలో రొయ్యలకు వేసే మేత ప్రధానమైనది
- గతంలో ఈ ఫీడ్‌పై 15 శాతం సుంకం విధించినప్పుడు కంపెనీలన్నీ కిలోకు రూ.6.50లు చొప్పున పెంచారు
- ఫీడ్ తయారు చేసే ముడిసరుకులపై ఇప్పుడు సుంకం 15 శాతం నుంచి 5 శాతంకి తగ్గింది
- "అమెరికాకు ఎగుమతయ్యే రొయ్యలన్నీకూడా 50 కౌంట్ లోపువే.



**తాడేపల్లి**

ఆక్వా రైతుల సమస్యల పట్ల సీఎం చంద్రబాబు నిర్లక్ష్యంపై వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి మండిపడ్డారు. "చంద్రబాబూ.. ఆక్వా రైతుల కష్టాలపై మా పార్టీ నాయకుల ఆందోళన, నా ట్వీట్ తర్వాత ఎట్టకేలకు మీరు ఒక సమావేశం పెట్టినందుకు ధన్యవాదాలు. కాని, మీరు పెట్టిన సమావేశం ఫలితాలు క్షేత్రస్థాయిలో ఎక్కడా కూడా కనిపించడం లేదని ఆయా జిల్లాలకు చెందిన నాయకులు నా దృష్టికి తీసుకు వచ్చారు. మీ సమావేశాలు, మీరు చేస్తున్న ప్రకటనలు ప్రచారం కోసం కాకుండా ఆక్వా రైతులకు నిజంగా మేలు చేసేలా ఉండాలి" అంటూ వైఎస్ జగన్ ట్వీట్ చేశారు. - మిగతా3లో



## 11న వారణాసికి

## ప్రధాని మోదీ

- రూ. 3.880 కోట్ల విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపన
- వారణాసి డివిజనల్ కమిషనర్ కౌశల్ రాజ్ శర్మ తెలిపిన వివరాల ప్రకారం ఈ ప్రాజెక్టులలో గ్రామీణాభివృద్ధికి సంబంధించిన పలు పథకాలు ఉన్నాయి
- శాస్త్రి ఘాట్, సమ్నే ఘాట్‌లను కూడా ప్రధాని మోదీ ప్రారంభించనున్నారు.

## ఏఐ రాకతో సాంకేతిక

## యుద్ధం జరుగుతోంది



- తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేయడం కూడా ఇందులో ఓ భాగం
- ప్రస్తుతం కొనసాగుతున్న సంఘర్షణలు, పరిస్థితులు సంప్రదాయ యుద్ధాలకు భిన్నంగా మారుతున్నాయి
- "నానాటికీ అభివృద్ధి చెందుతున్న సాంకేతికత మానవ ప్రమేయం లేని వ్యవస్థను సృష్టిస్తోంది.

## పేదలను ఇబ్బంది పెట్టకుండా

# మున్సిపాలిటీల ఆదాయం పెంచాలి

- మున్సిపాలిటీల్లో పారిశుద్ధ్య నిర్వహణ మరింత మెరుగ్గా ఉండాలి
- మున్సిపల్ కమిషనర్లు ఫీల్డ్ విజిట్ తప్పనిసరిగా చేయాలి
- అన్న క్యాంటీన్ల నిర్వహణ సజావుగా ఉండేలా సమీక్షించాలి
- మున్సిపాలిటీల రాబడిని రూ. 500 కోట్లకు పెంచినందుకు సిబ్బందికి ధన్యవాదాలు
- పొంగూరు నారాయణ, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి



**విజయవాడ**

మున్సిపాలిటీలు పారిశుధ్య నిర్వహణలో ప్రజల అవసరాలు తీర్చడంలో అధికారులు, సిబ్బంది అంకిత భావంతో పనిచేసి ప్రజల మన్ననలు పొందాలని పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ లో గురువారం మున్సిపల్ కమిషనర్ల రాష్ట్ర స్థాయి వర్క్ షాపును నిర్వహించారు. ఆ వర్క్ షాపుకు ముఖ్య అతిధిగా హాజరైన మంత్రి పొంగూరు నారాయణ మాట్లాడుతూ ప్రజల అవసరాలు తీర్చే విధంగా మున్సిపాలిటీలు స్వయం సమృద్ధి సాధించి వారికి కావలసిన నిధులను వారే ఖర్చుపెట్టే విధంగా అన్ని మున్సిపాలిటీల్లో ట్యాక్స్ రాబడి పెంచేలా పనిచేయాలన్నారు. మున్సిపల్ శాఖపై ప్రజల్లో సంతృప్తి శాతం పెరిగేలా మున్సిపల్ కమిషనర్లు పనితీరు ఉండాలన్నారు. మున్సిపల్ కమిషనర్లు శాలిడ్ వేస్ట్, లిక్విడ్ వేస్ట్ లతో పాటు త్రాగు నీరు, స్ట్రీట్ లైట్లు, రోడ్లకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాల్సి ఉందన్నారు. పేదలను ఇబ్బంది పెట్టకుండా పన్నుల వసూళ్లు పెరిగేలా కృషి చేయాలన్నారు. గతేడాది కంటే ఈసంవత్సరం - మిగతా3లో

# సీఎం పర్యటన విజయవంతం చేయాలి

**ఏలూరు/ అగిరిపల్లి :** ముఖ్యమంత్రి రాకకోసం అగిరిపల్లి ప్రజలు ఎంతో సంతోషంతో ఎదురు చూస్తున్నారని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి కొలుసు పార్థసారథి చెప్పారు. ఆగిరిపల్లిలో ఈనెల 11వ తేదీన ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను స్థానిక మార్కెట్ యార్డ్ లో జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్, జాయింట్ కలెక్టర్ పి . ధాత్రిరెడ్డి లతో కలిసి పరిశీలించిన అనంతరం మంత్రి పాత్రికేయులతో మంత్రి మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి పార్థసారథి మాట్లాడుతూ ముఖ్యమంత్రివర్యులు ఈనెల 11 వ తేదీ ఉదయం 10. 30 ని.లకు అగిరిపల్లి విచ్చేస్తారని, ముందుగా కులవృత్తుల వారిని వారి పనిస్థలంలో కలిసి వారి పరిస్తితుతులను పరిశీలించి వారి సమస్యలను అడిగి తెలుసుకుని, వారికి మేలు చేసే కార్యక్రమాలు తెలియజేస్తారన్నారు. అనంతరం ప్రజావేదిక కార్యక్రమంలో ప్రజల సమస్యలను తెలుసుకుంటారని, అనంతరం ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తారన్నారు. అనంతరం పార్టీ కార్యకర్తలతో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాల్గొంటారన్నారు. ముఖ్యమంత్రివర్యుల పర్యటన కార్యక్రమానికి విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ విజయవంతం చేయాలనీ విజ్ఞప్తి చేశారు. నూజివీడు నియోజకవర్గంలో మామిడి రైతుల సమస్యలు, రోడ్లు, రిజర్వాయర్ల నుండి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా సాగునీరు అందించడం, లక్ష్మి వ్యాగ్రేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధి, తదితర సమస్యలను రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషిచేస్తానని మంత్రి పార్థసారథి చెప్పారు.



**బిసిల సంక్షేమానికి బడ్జెట్‌లో 47 వేల 450 కోట్ల రూపాయలు కేటాయింపు**

సమాజంలో అణగారిన వర్గాల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యతను ఇస్తున్నదని, ప్రస్తుత బడ్జెట్లో బిసి ల సంక్షేమానికి 47 వేల 450 కోట్ల రూపాయలు కేటాయించిందన్నారు. చేనేత కార్మికులకు 200 యూనిట్లు, పవర్ లూమ్స్ కి 500 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామనని, వడ్డెరలకు క్వారీల కేటాయింపులో 10 శాతం కేటాయింపు, గీత కార్మిక కుటుంబాలకు మద్యం షాపుల కేటాయింపులో 10 శాతం కేటాయించామన్నారు. బిసి భవనాలు నిర్మిస్తున్నామన్నారు. కేవలం సంక్షేమమే కాక అభివృద్ధికి కూడా సమాన ప్రాధాన్యతను ఇస్తున్నామని, పేదలకు మంచి భవిష్యత్తు అందించేందుకు దీర్ఘకాలిక ప్రయోజనాలు కలిగించేలా, యువతకు విద్యా, ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. సమాజంలో 70 నుండి 80 శాతానికి పైగా ఉన్న షెడ్యూల్డ్ కులాలు, తెగలు, వెనుకబడిన తరగతులకు చెందిన ప్రతీ కుటుంబం నుండి ఒక పారిశ్రామికవేత్తను తీర్చిదిద్దేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదన్నారు.

**జన్మభూమి స్ఫూర్తితో పీ4 కార్యక్రమం**

మన రాష్ట్రానికి చెందిన వారు విదేశాలలో అత్యంత ధనికులుగా ఉన్నత స్థాయిలో ఉన్నవారిని వారి జన్మించిన గ్రామంలో నిరుపేదల కుటుంబాలను దత్తత తీసుకుని, వారిని అభివృద్ధి దిశగా, వారి జీవితాలకు మార్గదర్శకులుగా చేసే కార్యక్రమమే పి 4 కార్యక్రమమన్నారు. ఈ కార్యక్రమంలో విదేశాలలోని భారతీయ ధనికులు స్వచ్ఛందంగా పాల్గొంటున్నారన్నారు. వారు దత్తత తీసుకునే కుటుంబంలోని పిల్లలు ఆర్థిక కారణాలతో విద్యను కొనసాగించలేకపోతే, వారిని విద్యను కొనసాగించేలా సహాయం చేస్తారన్నారు. అంతేకాక వారి కుటుంబంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు కూడా సహకరిస్తారన్నారు. అర్హులైన ప్రతీ పేదవాడికి స్వంత ఇల్లు రాష్ట్రంలో అర్హులైన ప్రతీ పేదవాడికి పక్క గృహాన్ని అందిస్తామని మంత్రి పార్థసారథి చెప్పారు. గత ప్రభుత్వం పేదల గృహ పథకాన్ని నిర్వీర్యం చేసిందన్నారు. 2. 50 లక్షల రూపాయల యూనిట్ కాస్ట్ ను కేవలం 1. 80 లక్షల రూపాయలు మాత్రమే అందించిందన్నారు. కానీ తమ ప్రభుత్వం బిసిలు, ఎస్సి లకు ఇళ్ల నిర్మాణానికి అదనంగా 50 వేల రూపాయలు, ఎస్టీ లకు 75 వేల రూపాయలు అందిస్తున్నదని,ఇందూసకోసం 3 వేల 500 కోట్ల రూపాయలు అదనపు భారాన్ని భరిస్తున్నదన్నారు. అంతేకాక బిసి ల రక్షణ చట్టం రూపొందించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తున్నదన్నారు. దేవాలయాలలో పనిచేసే నాయి బ్రాహ్మణులకు అందించే పారితోషికాన్ని 15 వేల నుండి 25 వేల రూపాయలకు పెంచామన్నారు. అదేవిధంగా చేపల వేట విరామ సమయంలో మత్స్యకారులకు 10 వేల రూపాయలు అందిస్తున్నామని మంత్రి పార్థసారథి చెప్పారు.

## పబ్లిసిటీ కాదు బాబూ.. మేలు ముఖ్యం

-మొదటిపేజీ తరువాయి

"ఆక్వా రైతుల పెట్టుబడిలో రొయ్యలకు వేసే మేత ప్రధానమైనది. గతంలో ఈ ఫీడ్‌పై 15 శాతం సుంకం విధించినప్పుడు కంపెనీలన్నీ కిలోకు రూ. 6. 50లు చొప్పున పెంచారు. ఫీడ్ తయారు చేసే ముడిసరుకులపై ఇప్పుడు సుంకం 15 శాతం నుంచి 5 శాతంకి తగ్గింది. అలాగే సోయాబీన్ రేటు కిలోకు గతంలో రూ. 105లు ఉంటే ఇప్పుడు రూ. 25లకు పడిపోయింది. మరి ముడిసరుకుల రేట్లు ఇలా పడిపోయినప్పుడు ఫీడ్ రేట్లు కూడా తగ్గాలి కదా? ఎందుకు తగ్గడంలేదు? ఈ దిశగా ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు?" అని వైఎస్ జగన్ ప్రశ్నించారు. "అమెరికాకు ఎగుమతయ్యే రొయ్యలన్నీకూడా 50 కౌంట్ లోపువే. అమెరికాకూడా మన దేశంపై విధించిన టారిఫ్‌లను 90 రోజులపాటు వాయిదా వేసిన నేపథ్యంలో ఈ మేరకు ధరలు పెరగాలి కదా? ఎందుకు పెరగడంలేదు? టారిఫ్ సమస్యతో సంబంధం లేని యూరప్ దేశాలకు 100 కౌంట్ రొయ్యలు ఎగుమతి అవుతాయి. వీటి రేటుకూడా పెరగడంలేదు. ప్రభుత్వం నిర్ణయించిన రూ. 220ల రేటు కూడా రైతులకు రావడంలేదు. 100 కౌంట్ రొయ్యలకు రూ. 270ల రేటు వచ్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి ..మా ప్రభుత్వం హయాంలో ఆంధ్రప్రదేశ్ ఆక్వాకల్చర్ డెవలప్‌మెంట్ అథారిటీ కింద ఎంపెవరింగ్ కమిటీ ఉండేది. ఈ కమిటీ ఎప్పటికప్పుడు పరిస్థితులను పర్యవేక్షిస్తూ రైతులకు అండగా నిలిచేది. ఇలాంటి వ్యవస్థలను ఇప్పుడు అచేతనంగా మార్చేశారు. వెంటనే దీన్ని పునరుద్ధరిస్తూ రైతులను ఆదుకునేలా చర్యలు తీసుకోవాలి" అని వైఎస్ జగన్ డిమాండ్ చేశారు.

## పాపం.. గంగరాజు...

## ఒక్కరితో పెళ్లికైనా అనుమతి ఇవ్వండి

**అనంతపురం :** శ్రీ సత్య సాయి జిల్లా గోరంట్ల మండలం గుమ్మయ్య గారి పల్లి కి చెందిన గంగరాజుకు కర్ణాటక రాష్ట్రం చిక్కబల్లాపూర్ కు చెందిన ఇద్దరు యువతులతో నిశ్చితార్థం జరిగింది. ఈనెల 10న గోరంట్లలో పెళ్లికి ముహూర్తం కూడా ఖరారు చేశారు. వారి వివాహానికి సంబంధించి పెళ్లి కార్డు సైతం సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ఇద్దరమ్మాయిలతో పెళ్లి.. లక్కీ చాన్స్ కొట్టేసాడు అంటూ కామెంట్లు కూడా వచ్చాయి.సాధారణంగా వివాహంఅనేది ఒక యజ్ఞం లా మారిపోయింది. సరైన అమ్మాయి దొరకక చాలామంది అబ్బాయిలు సతమతమవుతుంటారు. పెళ్లి చేసుకునేందుకు చాలా రకాలుగా ఇబ్బంది పడుతుంటారు. సంబంధాలు చూస్తూ చూస్తూ చివరకు విసిగిపోయిన వారు ఉంటారు. కానీ ఓ యువకుడికి మాత్రం అరుదైన అవకాశం దక్కింది. అలా సృష్టించుకున్నాడు ఆయన ఆ అవకాశం. ఏకంగా ఇద్దరు యువతులతో పెళ్లికి రెడీ అయిపోయాడు. అయితే ఆ ఇద్దరు యువతులు కూడా అక్కాచెల్లెళ్లు కావడం మరీ విశేషం. దీనికి సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి.శ్రీ సత్య సాయి జిల్లా గోరంట్ల మండలం గుమ్మయ్య గారి పల్లి కి చెందిన గంగరాజుకు కర్ణాటక రాష్ట్రం చిక్కబల్లాపూర్ కు చెందిన ఇద్దరు యువతులతో నిశ్చితార్థం జరిగింది. ఈనెల 10న గోరంట్లలో పెళ్లికి ముహూర్తం కూడా ఖరారు చేశారు. వారి వివాహానికి సంబంధించి పెళ్లి కార్డు సైతం సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ఇద్దరమ్మాయిలతో పెళ్లి.. లక్కీ చాన్స్ కొట్టేసాడు అంటూ కామెంట్లు కూడా వచ్చాయి. అయితే ఈ క్రమంలో సోషల్ మీడియా ద్వారా ఈ విషయం పోలీసుల వరకు వెళ్ళింది. దీంతో పోలీసు విచారణలో అడ్డంగా బుక్కయ్యాడు సదరు వరుడు. ఆ ఇద్దరూ అక్కా చెల్లెళ్లు అని తేలగా.. మైనర్లు అని పోలీసులు గుర్తించారు. ఆ వివాహాలను నిలిపివేయించారు. సదరు యువకుడితో పాటు కుటుంబ సభ్యులను పిలిచి పోలీసులు కౌన్సిలింగ్ ఇచ్చారు. మైనర్లను వివాహం చేసుకుంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. దీంతో ఆ పెళ్లిని నిలిపివేశారు.అయితే ఈ ఇద్దరు యువతులు అక్కా చెల్లెళ్లు కావడం విశేషం. అందులో ఒకరికి పదహారేళ్లు , మరొకరికి 15 ఏళ్లు ఉన్నాయని తెలిసింది. వెంటనే అధికారులు ఇరువైపులా తల్లిదండ్రులను, కళ్యాణ మండపం నిర్వాహకుడిని పోలీస్ స్టేషన్ కు పిలిచి మాట్లాడారు. అయితే ఇద్దరితో కాకపోయినా.. ఒకరితోనైనా పెళ్లి చేసేందుకు అనుమతించాలని వారు కోరారు. కానీ ఇద్దరు మైనర్లు కావడంతో అధికారులు నిరాకరించారు. చిన్నపిల్లలకు వివాహాలు చేస్తే వచ్చే సమస్యలను వారికి వివరించారు. అయితే ఒక్క యువకుడికి ఇద్దరు అక్కచెల్లెళ్లను వివాహం జరిపించేందుకు సిద్ధపడడం వెనుక మతలబు ఏమిటో అర్థం కావడం లేదు. అయితే కేవలం వెడ్డింగ్ కార్డు వైరల్ కావడంతోనే ఈ పెళ్లి నిలిచిపోయింది. లేకుంటే సదరు యువకుడు పెళ్లి చేసుకోవడం? డ్యూయెట్లు పాడుకోవడం జరిగిపోయేది.

## పీ4 పథకంతో కుటుంబాల దత్తత

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎప్పుడు అధికారంలోకి వచ్చినా థింక్ ట్యాంక్ ను ఏర్పాటు చేసుకుంటారు. వారు అనేక రకాలుగా ఆలోచించి ఇటు ఓటు బ్యాంకు పెరిగి రాజకీయంగా పార్టీ బలోపేతం అవ్వడమే కాకుండా చంద్రబాబు పాలనకు మంచి మార్కులు జనంలో పడేలా అన్ని రకాలుగా ఆలోచించి తగిన పథకాలను రూపొందిస్తారు. థింక్ ట్యాంక్ రూపొందించిన వాటిలో వర్క్ అవుట్ అయ్యేవి మాత్రమే చంద్రబాబు అందిపుచ్చుకుంటారు. అందులో నుంచి ఈ ఏడాది వచ్చిందే పీ4 పథకం. పేదరిక నిర్మూలన కోసం ఈ పథకాన్ని తెచ్చారు. సంపన్నులు పది శాతం ఉంటే పేదరికం ఎక్కువ శాతం ఉంది కాబట్టి వారిని ఆదుకునేందుక ఈ పథకాన్ని తెచ్చారు. మొన్న ఉగాది నాడు పీ4 పథకాన్ని చంద్రబాబు నాయుడు అమరావతిలో ప్రారంభించారు. అయితే ఆశించిన రీతిలో ఇప్పటి వరకూ పెద్దగా రెస్పాన్స్ రాకపోవడంతో చంద్రబాబు పీ4 పథకానికి సంపన్నులు ఆకట్టుకునేలా చర్యలు తీసుకునేందుకు ప్రజాప్రతినిధులతో పాటు తనకు సుదీర్ఘకాలం నుంచి సహకారం అందిస్తూ వస్తున్న పారిశ్రామిక వేత్తలకు అప్పగించారు. వచ్చే ఆగస్టు 15వ తేదీ నాటికి కనీసం ఐదు లక్షల బంగారు కుటుంబాలను దత్తత తీసుకునేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇందుకోసం ఆన్ లైన్ ద్వారా సంపన్నులు నేరుగా పేదలను ఆదుకునేలా అవసరమైన చర్యలు తీసుకునేందుకు సిద్ధం చేయాలని ఆదేశించారు.నియోజకవర్గాల వారిలో ప్రధానంగా సంపన్నులను గురించి పీ4 పథకానికి సాయం అందించేందుకు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఇతర ప్రజాప్రతినిధులు కూడా తమ వంతుగా ప్రయత్నం చేయాలని కోరారు. ఇది ఒక ఛాలెంజ్ గా తీసుకోవాలని ప్రజాప్రతినిధులను ఆదేశించారు. వచ్చే ఉగాది పండగ నాటికి ఎంత మేర బంగారు కుటుంబాలకు లబ్ది జరిగింది? సంపన్నుల పేర్లతో పాటు పారదర్శకంగా వివరాలను వెల్లడించి ఈ పథకాన్ని మరింత ముందుకు తీసుకెళ్లేలా అవసరమైన చర్యలు సత్వరం ప్రారంభించాలని గట్టిగా కోరారు. ఒక పథకం విజయవంతం కావాలంటే తొలుత మనం శ్రమించాలని, తర్వాత పథకం దానంతట అదే విస్తృతంగా డెవెలప్ అవుతుందని చంద్రబాబు గట్టిగా నమ్ముతున్నారు.ముఖ్యంగా పేదరికంలో మగ్గుతూ ఎన్నో ఏళ్లుగా పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారిని బంగారు కుటుంబాల కింద ఎంపిక చేస్తే వారు కూడా పార్టీ జెండా దించకుండా మరింతగా రాజకీయంగా ఉపయోగపడతారని చంద్రబాబు వేస్తున్న అంచనాలు వర్క్ అవుట్ అయ్యే అవకాశం కనిపిస్తుంది. దీంతో పాటు వచ్చే ఏడాది కూడా మరో కొత్త పథకంతో జనం ముందుకు రావాలని చంద్రబాబు భావిస్తున్నారు. ఇప్పటికే చంద్రబాబు థింక్ ట్యాంక్ నాలుగైదు పథకాలకు రూపకల్పన చేసినట్లు సమాచారం. వాటిలో వర్క్ అవుట్ అయ్యేవి మాత్రమే కాకుండా ప్రభుత్వంపై భారం పడకుండా ప్రజలు ఎక్కువ శాతం మంది లబ్ది పొందేలా మరొక కొత్త పథకాన్ని చంద్రబాబు తెచ్చేయోచనలో ఉన్నారు.

# పేదలను ఇబ్బంది పెట్టకుండా మున్సిపాలిటీల ఆదాయం పెంచాలి

-మొదటిపేజీ తరువాయి

పన్నుల వసూళ్లు రూ. 500 కోట్లు ఎక్కువగా వసూలు చేసినందుకు మున్సిపల్ సిబ్బందికి మంత్రి అభినందనలు తెలియజేశారు. మున్సిపాలిటీల్లో రోజువారీ కార్యకలాపాలు నిర్వహణకు పన్నుల వసూలు చాలా కీలకం అన్నారు. పన్నుల ఆదాయంతో అనవసరమైన భవనాలు నిర్మించకుండా ఆ నిధులను ప్రజలకు కనీస వసతుల కల్పన కు మున్సిపాలిటీలు ఖర్చు చేయాలన్నారు. మున్సిపాలిటీల ఆదాయం ఆయా మున్సిపాలిటీలకు ఇచ్చేలా నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడుకు రాష్ట్ర ప్రజల తరపున ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు. గుంటూరులో కుక్క కరిచి బాలుడు మృతి చెందడం చాలా బాధాకరం అన్నారు. 200 రోజుల లోపు కుక్కలకు స్టెరిలైజేషన్ పూర్తి చేసేలా దృష్టి పెట్టాలన్నారు. మున్సిపాల్టీల్లో ఎస్టాబ్లిష్ మెంట్ మరియు మౌలిక వసతుల కల్పనలో ఖర్చులను రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుందన్నారు. నెల్లూరు మున్సిపాలిటీలో గత 2014-19 సంవత్సరాల్లో పన్నుల వసూళ్లలో మేము కొత్త విధానాన్ని అమలు చేసామన్నారు. దానివల్ల రూ. 1,067 కోట్లు నెల్లూరు మున్సిపాలిటీలో రెవెన్యూ ఖర్చు పోగా రూ.40 కోట్ల రూపాయలు మిగుల ఆదాయం అప్పట్లోనే తీసుకురాగలిగామన్నారు. దీన్ని క్యాపిటల్ ఇన్వెస్ట్ మెంట్ గా ఖర్చుపెట్టే వెసులుబాటు నెల్లూరు మున్సిపాలిటీకి లభించిందన్నారు. 2014-19 సంవత్సరాల్లో మున్సిపల్ వ్యవహారాల శాఖ మంత్రిగా నేనే పని చేశానని ఆ సమయంలో రూపాయి కూడా మున్సిపాలిటీల్లో పన్నులు పెంచలేదన్నారు.. లీకేజీలను అరికట్టి ఆదాయం పెంచామన్నారు, దానివల్ల 700 కోట్ల రూపాయల ఆదాయం మున్సిపాలిటీకి లభించిందన్నారు.. నెల్లూరు మున్సిపాలిటీలో అప్పటిలో రూ. 1,500 కోట్ల వరకు ఎస్సీ ఎస్టీ నిధులు అందుబాటులో ఉన్నాయన్నారు.. నేను ఇప్పటికి కూడా నెల్లూరు మున్సిపల్ పన్నుల ఆదాయం ఎంత పెరిగింది, ఎంత వసూలు చేసారు అనేది కూడా సమీక్షిస్తానన్నారు. 50% స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ద్వారా, మున్సిపల్ శాఖ ద్వారా 50% యంత్రాల కొనుగోలు చేస్తామన్నారు. రాబోయే కాలంలో మెకనైజేషన్ కి వెళ్లాల్సి ఉంటుందన్నారు. నేను విదేశాల్లో తిరిగినప్పుడు ముఖ్యంగా ఈ మధ్య బెంగళూరు వెళ్ళినప్పుడు కూడా వాళ్లు సాలిడ్, లిక్విడ్ వేస్ట్, రోడ్స్, వాటర్, లైట్స్ ఏ విధంగా ఆపరేట్ చేస్తున్నారో పరిశీలిస్తానన్నారు. అక్కడ ఉన్న బెస్ట్ ప్రాక్టీసెస్ ను మన దగ్గర అమలు చేస్తామన్నారు. 85 లక్షల టన్నుల వ్యర్థాలను అక్టోబర్ 2 లోపు తొలగించాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశించారన్నారు.. మున్సిపల్ కమిషనర్లు అందుకు తగ్గట్లు తమ కార్యాచరణ రూపొందించుకొని పనిచేయాలన్నారు.. అమృత్, ఏషియన్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ బ్యాంకు పనులకు సంబంధించి టెండర్లను త్వరలోనే పిలుస్తామన్నారు.. వేసవి కాలంలో మహిళలు త్రాగు నీటి కోసం ఇబ్బంది పడకుండా తగిన సౌకర్యాన్ని కల్పించాలన్నారు. అన్న క్యాంటీన్లో నిర్వహణపై కూడా రెగ్యులర్ గా పరిశీలించేలా స్పెషల్ ఫోకస్ పెట్టాలని మంత్రి నారాయణ అన్నారు. పురపాలక పట్టణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్. సురేష్ కుమార్ మాట్లాడుతూ ఇది డిపార్ట్మెంట్ మీటింగ్ కాదని కార్యాచరణ ప్రకారం మనం సంవత్సరకా లంలో ఏం చేయబోతున్నామో నిర్దేశించుకుని తెలుసుకోవాల న్నారు. నగరాలలో 1.5 కోట్ల జనాభా ఉందని ఇది రాబోయే కాలంలో 2.5 కోట్లకు పెరుగుతుందని దాని ప్రకారం మన వసతులను మెరుగుపరచుకోవాల్సిన అవసరం ఉందన్నారు.. ప్రాపర్టీ టాక్స్ ఏడాదిలో 49 శాతానికి పెంచిన సిబ్బందికి అభినందనీయ మన్నారు.. దీన్ని 80 శాతం వరకు పెంచేలా కృషి చేయాలన్నారు.. గతంలో సక్రమంగా నిధులను ఖర్చు చేయకపోవటం వల్ల ఫైనాన్స్ కమిషన్ నుంచి నిధులు విడుదల కాలేదన్నారు.. దేశంలో బెస్ట్ ప్రాక్టీసెస్ ఎక్కడ ఉన్నా వాటిని రాష్ట్రంలో అమలు చేసే విధంగా ముందుకు వెళ్లాలన్నారు. పురపాలక పట్టణాభివృద్ధి శాఖ డైరెక్టర్ డాక్టర్ పి. సంపత్ కుమార్ మాట్లాడుతూ మున్సిపల్ శాఖలో సీఎఫ్ఎంఎస్ కంట్రోల్ లేకుండా మన పరిధిలోనే వచ్చే రాబడిన మనమే ఖర్చు చేసుకునేలా అవకాశం కల్పించిన ముఖ్యమంత్రికి మన మున్సిపల్ వ్యవహారాల శాఖ మంత్రి తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు. సాలిడ్ వేస్ట్, లిక్విడ్ వేస్ట్, రోడ్లు, పార్కులు, స్ట్రీట్ లైట్స్ ప్రయారిటీ ప్రకారం మున్సిపల్ నిధులు ఖర్చు చేసేలా ప్రణాళికా బద్ధంగా చేయాలన్నారు. మున్సిపాలిటీల ఆదాయం పెంచేందుకు ఒక డ్రైవ్ చేపట్టి రూ. 500 కోట్లు అదనపు ఆదాయం వచ్చేలా కృషి చేసినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు. స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్ర లక్ష్య సాధన ధ్యేయంగా పనిచేయాలన్నారు.. వర్క్ షాపులో స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఎండీ అనిల్ కుమార్, మెప్మా ఎండీ తేజ్ భరత్, టిడ్కో ఎండీ సునిల్ కుమార్ రెడ్డి, గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ ఎండీ ఎంకేవీ శ్రీనివాసులు, పట్టణ ప్రణాళికా విభాగం డైరెక్టర్ విద్యుల్లత, పబ్లిక్ హెల్త్ ఈఎన్ సీ మరియన్న, మున్సిపల్ కార్పొరేషన్ చైర్మన్లు, తదితరులు ఈ వర్క్ షాపులో పాల్గొన్నారు.




# రోజా సీక్రెట్ మీటింగ్ పై రచ్చ రెండు పార్టీల్లోనూ ప్రచారం

**తిరుపతి :** ఆర్కే రోజా. మాజీ మంత్రి. వైసీపీ మౌత్ ఫీస్. పాలిటిక్స్‌లోనూ ఖబర్దస్త్ కామెడీ చేస్తుంటారు. గతంలో వైసీపీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రాజకీయమంతా రోజా చుట్టూనే తిరిగింది. అసెంబ్లీలోనూ ఓవరాక్షన్ చేశారు. ఆనాటి స్పీకర్ కోడల.. ఆమెను ఏడాదికిపైగా సభ నుంచి సస్పెండ్ చేశారు. ఫైర్ బ్రాండ్ లీడర్‌గా ఆ రోజుల్లో ఓ వెలుగు వెలిగారు. కానీ, ఈసారి మాత్రం సీన్ మారింది. దారుణ పరాజయంతో ఇంటికే పరిమితమవుతున్నారు. రాజకీయాల్లో యాక్టివ్‌గా లేరు. మీడియా ముందుకూ రావట్లేదు. ఆమెను టన్నుల్లో భయం వెంటాడుతోందని అంటున్నారు.అరెస్టుల లిస్టులో బోరుగడ్డ, పోసాని, వల్లభనేనిల తర్వాత.. పెద్దిరెడ్డి, కొడాలి, పేర్ని, అంబటి, రోజాల పేర్లే వినిపిస్తున్నాయి. కొడాలి హాస్పిటల్‌లో ఉండటంతో ప్రస్తుతానికి కాస్త రిలాక్స్. పేర్నికి ఆల్రెడీ ఉచ్చు బిగిసింది. పెద్దిరెడ్డి, అంబటి, రోజాల కోసం వేట మొదలైంది. ఇదే ఇప్పుడు రోజమ్మను టెన్షన్‌కు గురి చేస్తోందని అంటున్నారు. తన అరెస్ట్ పక్కా అని ఫిక్స్ అవడంతో.. ఆకులు పట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. టీడీపీలో ఉన్న పాత పరిచయాలను కొత్తగా వాడేసుకుంటున్నారట. చంద్రబాబు కేబినెట్‌లో కీలక పోస్టులో ఉన్న ఓ మంత్రితో ఇటీవల రోజా రహస్యంగా సమావేశమయ్యారని తెలుస్తోంది. రాయలసీమకు చెందిన ఆ మంత్రిని రోజా విజయవాడలో కలిశారట. ఇదే అంశం ఇప్పుడు ఇటు టీడీపీలో, అటు వైసీపీలో కలకలం రేపుతోంది.

రోజా మంత్రిగా ఉన్నప్పుడు ఆడుదాం ఆంధ్ర పేరుతో అక్రమాలకు పాల్పడ్డారనే ఆరోపణలు ఉన్నాయి. ఆడుదాం ఆంధ్రపై పూర్తిస్థాయిలో విచారణ జరుపుతామని మంత్రి రాంప్రసాద్ ప్రకటించారు. పక్కా ఆధారాలు ఉన్నాయని రేపో, మాపో ఆర్కే రోజా అరెస్ట్ అంటూ ప్రచారమూ జరుగుతోంది. ఇలాంటి టైమ్‌లో ఓ మంత్రితో రోజా సీక్రెట్ మీటింగ్ అందుకోసమేనా? విచారణ నుంచి తప్పించుకోవడానికేనా? ఆ మంత్రితో లాబీయింగ్ చేస్తున్నారా? అందుకు చంద్రబాబు, లోకేశ్‌లు ఒప్పుకుంటారా?లోకేశ్ రెడ్‌బుక్ టాప్‌లిస్ట్‌లో ఉన్న రోజాను.. ఆ మంత్రి ఎందుకు కలిశారంటూ టీడీపీ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారంలో ఉన్నప్పుడు చంద్రబాబు, లోకేష్, పవన్‌లపై రోజా చేసిన కామెంట్స్ గుర్తులేవా? అప్పుడే మర్చిపోయారా? ఆమెతో భేటీ కావాల్సిన అవసరం ఏముంది? అంటూ మండిపడుతున్నారు. మేటర్ చంద్రబాబు దృష్టికి కూడా వెళ్లిందని.. ఆయన సైతం వాళ్ల భేటీపై సీరియస్‌గా ఉన్నారని తెలుస్తోంది. త్వరలోనే ఆ మంత్రిని పిలిపించి మందలించే ఛాన్సెస్ ఉన్నాయని అంటున్నారుటీడీపీలోనే కాదు.. అటు వైసీపీ నేతలు కూడా రోజా తీరుపై ఫైర్ అవుతున్నారు. ఓ వైపు అధికార పార్టీపై తమ అధినేత తీవ్రంగా పోరాడుతుంటే.. ఆ మంత్రితో రోజా రహస్య సమావేశాలు ఏంటని ప్రశ్నిస్తున్నారు. మిగతా మాజీ మంత్రులు తమపై నమోదవుతున్న కేసులపై పోరాడుతుంటే.. రోజా మాత్రం ఇలా సరెండర్ కావడం పార్టీకి తలవొంపులని మండిపడుతున్నారు. ఎవరు ఏమనుకుంటున్నా.. రోజా మాత్రం కేసుల నుంచి ఎలాగైనా బయటపడాలని గట్టిగా ఫిక్స్ అయినట్టు తెలుస్తోంది. అక్రమ కేసులకు భయపడబోమని ప్రెస్‌మీట్‌లలో మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తూనే? మరోవైపు తన రాజకీయ అనుభవమంతా ఉపయోగించి.. రహస్య మంత్రాంగంతో ఎలాగైనా చిక్కుల్లో చిక్కుకోకుండా తప్పించుకోవాలని ప్రయత్నిస్తున్నారు.

# అగ్నిప్రమాదం జరిగిన చోటే మళ్లీ గోదాం నిర్మించాం





- ఐఎంఎఫ్ఎల్ గోదాం ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే పరిటాల సునీత
- ఎక్సైజ్ మంత్రి కొల్లు రవీంద్రతో కలసి గోదాం ప్రారంభం
- మరో ఐదు కోట్లు కేటాయించాలని విజ్ఞప్తి

**అంకుశం న్యూస్ అనంతపురం ఏప్రిల్ 10:** అనంతపురం జిల్లాఅనంతపురం రూరల్ పరిధిలో 8ఏళ్ల క్రితం అగ్నిప్రమాదం జరిగిన చోటే మళ్లీ నూతన ఎక్సైజ్ (ఐఎంఎఫ్ఎల్) గోదాం నిర్మించామని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. సోమలదొడ్డి సమీపంలో 11కోట్లతో నిర్మించిన ఐఎంఎఫ్ఎల్ గోదాం ప్రారంభోత్సవం అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు పరిటాల సునీత, దగ్గుపాటి, బండారు శ్రావణి, ఎంఎస్ రాజు, ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు పాల్గొన్నారు. 2016లో ఈ గోదాం అగ్ని ప్రమాదానికి గురికాగా.. అప్పుడు ఎక్సైజ్ మంత్రిగా ఉన్న కొల్లు రవీంద్ర ఈ గోదాంను పరిశీలించారు. నూతన గోదాం నిర్మాణానికి 11 కోట్ల రూపాయలు అప్పట్లోనే కేటాయించారు. అయితే నిర్మాణం ఆలస్యం జరుగుతూ వచ్చింది. తాజాగా కూటమి ప్రభుత్వంలో ఈ నిర్మాణం పూర్తి కావడంతో గురువారం రోజు కొల్లు రవీంద్ర, ఎమ్మెల్యే సునీత, ఇతర నాయకులతో కలసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ ఆ రోజు అగ్నిప్రమాదానికి గురైన చోటనే ఈ గోదాం నిర్మించామన్నారు. అదే మంత్రి కొల్లు రవీంద్ర చేతుల మీదుగా ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. అయితే ఈ గోదాం పూర్తి స్థాయిలో నిర్మాణానికి ఇంకనూ 5కోట్లు అవసరముంటుందన్నారు. ఇక్కడ కోర్టులో ఉన్న స్థల వివాదాన్ని త్వరలోనే పరిష్కరిస్తామని సునీత అన్నారు. 5కోట్లు కేటాయించి నిర్మాణం పూరయ్యేలా చూడాలని మంత్రిని కోరారు. హమాలీలకు వేతనాలు, ఇతర సౌకర్యాలు విషయాన్ని పరిశీలించాలన్నారు. అలాగే శ్రీ సత్యసాయి జిల్లాలో నిర్మించిన నూతన గోదాంకి ఇక్కడి హమాలీలను కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై మంత్రి కొల్లు రవీంద్ర సానుకూలంగా స్పందించారు...

# నాణ్యమైన మద్యాన్ని అందిస్తున్నాం





- 11.10 కోట్ల రూపాయలతో నిర్మించిన నూతన ఐ ఎం ఎఫ్ ఎల్ డిపో గోడౌన్ ను ప్రారంభించిన రాష్ట్ర ఎక్సైజ్ గనులు మరియు భూగర్భ శాఖ మాత్యులు కొల్లు రవీంద్ర

**అంకుశం ప్రతినిధి అనంతపురం, ఏప్రిల్ 10:** నూతన మద్య విధానం ద్వారా ప్రజల ఆరోగ్యానికి పెద్దపీట వేస్తూ నాణ్యమైన మద్యాన్ని అందిస్తున్నామని రాష్ట్ర ఎక్సైజ్, గనులు మరియు భూగర్భ శాఖ మాత్యులు కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. గురువారం ఉదయం అనంతపురం రూరల్ మండలంలోని సోముల దొడ్డి గ్రామంలో నూతనంగా 11.10 కోట్ల రూపాయలతో నిర్మించిన ఐ ఎం ఎఫ్ ఎల్ డిపో గోడౌన్ ను రాప్తాడు,అనంతపురం, మడకశిర, సింగనమల ఎమ్మెల్యేలు పరిటాల సునీత దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్ ఎమ్మెస్ రాజు బండారు శ్రావణి జి.ఏ.డి (పొలిటికల్) %ఢ% రెవెన్యూ (ఎక్సైజ్) శాఖల ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రెటరీ ముఖేష్ కుమార్ మీనా , ఏపీ.ఎస్.బి సి లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ మరియు డిస్టర్లరీస్, బ్రేవరీస్ కమిషనర్ నిశాంత్ కుమార్ , రాష్ట్ర ఎన్ఫోర్స్మెంట్, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డైరెక్టర్ రాహుల్ దేవ్ శర్మ ఐ.పీ.ఎస్,జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ లతో కలిసి ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎక్సైజ్, గనులు మరియు భూగర్భ శాఖ మాత్యులు కొల్లు రవీంద్ర మాట్లాడుతూ, సబ్ కమిటీని వేసుకొని ఆరు రాష్ట్రాలను పరిశీలించి నూతన మద్యం పాలసీని తీసుకొచ్చామన్నారు. తద్వారా ఒకవైపు ప్రజల ఆరోగ్యానికి పెద్దపేట వేస్తూ, నాణ్యమైన మద్యాన్ని సరఫరా చేస్తున్నామన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 29 డిపోలు ఉన్నాయని ,నేడు 11.10 కోట్ల రూపాయలతో నిర్మించిన ఐ ఎం ఎఫ్ ఎల్ డిపో 30వ గోడౌన్ ను సాంకేతికతను జోడించి అత్యంత ఆధునికంగా నిర్మించడం జరిగిందన్నారు .రాష్ట్రంలో అత్యంత పారదర్శకంగా 3500 మద్యం దుకాణాల కేటాయింపు చేపట్టామని, మద్యం దుకాణాల కేటాయింపు కోసం 90 వేల దరఖాస్తులు అందాయని, దరఖాస్తుల ఫీజు ద్వారా సుమారు 1800 కోట్ల రూపాయల ఆదాయం వచ్చిందన్నారు. గోదాము నుంచి వెళ్లే ప్రతి స్టాకు వాహనాన్ని ట్రాక్ చేస్తున్నామన్నారు. వాహనం గోదాం నుంచి దుకాణం వద్దకు వెళ్లే వరకు పర్యవేక్షణ పెట్టే వ్యవస్థ తెచ్చామన్నారు. సరిహద్దు రాష్ట్రాల నుంచి వచ్చే అక్రమ మద్యాన్ని అరికట్టడం ద్వారా రాష్ట్రంలో30 నుండి 40 శాతం అమ్మకాలు పెరిగాయన్నారు. మద్యం దుకాణాల్లో డిజిటల్ చెల్లింపులను అమలు చేస్తున్నామన్నారు. మద్యం దుకాణాలు నిర్వహిస్తున్న వారు ఎవరైనా బెల్ట్ షాపులు నిర్వహిస్తే మొదటిసారి అయితే అయిదు లక్షలు రూపాయలు కాంపౌండ్ను వసూలు చేయడం జరుగుతున్నదని, రెండవసారి ఇలాంటి చర్యలకు పాల్పడితే ఆషాపుల లైసెన్సు లనురద్దు చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర సాధారణ పరిపాలన, పొలిటికల్ & రెవెన్యూ (ఎక్సైజ్) శాఖల ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రెటరీ ముఖేష్ కుమార్ మీనా I.A.S, మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం కొత్త మద్యం పాలసీ ద్వారా రెవెన్యూ పెరిగిందన్నారు. మడకశిర, సింగనమల ఎమ్మెల్యేలు ఎమ్మెస్ రాజు, బండారు శ్రావణిశ్రీ మాట్లాడుతూ, హమాలీల సమస్యలను పరిష్కరించాలన్నారు. అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ మాట్లాడుతూ పరిటాల సునీతమ్మ కృషితో మరల ఈ నూతన గోడౌన్ ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. మంత్రివర్యులు, ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారులకు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత జ్ఞాపికలను బహుకరించారు. ప్రారంభోత్సవ కార్యక్రమం అనంతరం మంత్రి హమాలీలకు యూనిఫామ్ లను పంపిణీ చేసి,ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి నూతన గోడౌన్ ఆవరణంలో మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కమిషనర్ శ్రీమతి అనసూయ దేవి, ఏపీ.ఎస్.బి సి లిమిటెడ్ డిప్యూటీ జనరల్ మేనేజర్ శ్రవణ్ కుమార్, ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య, అసిస్టెంట్ కమిషనర్ మునుస్వామి,ఎక్సైజ్ సూపరింటెండెంట్ డి.రామ్మోహన్ రెడ్డి, అనంతపురం ఆర్డీవో కేశవ నాయుడు, ఎక్సైజ్ అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



## యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ ను ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి!



**హైదరాబాద్: ఏప్రిల్ 10:** సైనిక పాఠశాలల తరహాలో పోలీసుల పిల్లలకోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యంగ్ ఇండియా పోలీసు స్కూల్ ప్రాజెక్టులో భాగంగా మంచిరేవులలో తొలి స్కూల్ ను సీఎం రేవంత్ రెడ్డి గురువారం ఉదయం ప్రారంభించారు. విద్యాసంస్థ ప్రారంభోత్సవ శిలాఫలకాన్ని రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు, పోలీస్ ఉన్నతాధి కారులు, పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. అనంతరం రేవంత్ రెడ్డి స్కూల్ లో ఏర్పాట్లను పరిశీలించారు.

**50శాతం సీట్లు పోలీసు పిల్లలకే..**

ఈ స్కూల్ లో అమరులైన పోలీసుల పిల్లలకు తొలి ప్రాధాన్యం ఇస్తున్నారు. ఆ తరువాత సర్వీసులో ఉన్న కానిస్టేబుల్ నుంచి ఐపీఎస్ ల కుటుంబాల పిల్లలకు 50శాతం సీట్లు కేటాయించారు. మరో 50శాతం సీట్లు స్థానికులకు కేటాయించారు. ఓపెన్ కేటగిరీ విధానంలో సీట్లు అందుబాటులో ఉంటాయి. 1 నుంచి 5 తరగతుల్లో అడ్మిషన్ల కోసం యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ (వైఐపీఎస్) వెబ్‌సైట్‌లో అప్లయ్ చేసుకోవచ్చు. ప్రతి క్లాసులో 40 సీట్లు ఉంటాయి. 5 తరగతుల్లో కలిపి మొత్తం 200 సీట్లు ఉంటాయి.

## ముఖేష్ కుమార్ మీనా కి ఘన స్వాగతం...



**అంకుశం న్యూ అనంతపురం ఏప్రిల్ 10:** అనంతపురం పర్యటనలో భాగంగా గురువారం నాడు జిల్లాకు విచ్చేసిన జి.ఏ.డి (పొలిటికల్) & రెవెన్యూ (ఎక్సైజ్) శాఖల ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీ ముఖేష్ కుమార్ మీనా , గారికి అనంతపురంలోని సప్తగిరి సర్కిల్ లో ఉన్న అలెగ్జాండర్ హోటల్లో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చంలను అందించిన ఏపీ.ఎస్.బి సి లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ మరియు డిస్టర్లరీస్, బ్రేవరీస్ కమిషనర్ నిశాంత్ కుమార్ , రాష్ట్ర ఎన్ఫోర్స్మెంట్, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డైరెక్టర్ రాహుల్ దేవ్ శర్మ జిల్లా జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ .తదితరులు..

## రాష్ట్ర. జి.ఏ.డి (పొలిటికల్) & రెవెన్యూ (ఎక్సైజ్) శాఖల ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీ ముఖేష్ కుమార్ మీనా కి ఘన స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి.





**అంకుశం న్యూస్ అనంతపురం ఏప్రిల్ 10:** అనంతపురం పర్యటనలో భాగంగా గురువారం నాడు జిల్లాకు విచ్చేసిన జి.ఏ.డి (పొలిటికల్) & రెవెన్యూ (ఎక్సైజ్) శాఖల ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రెటరీ ముఖేష్ కుమార్ మీనా , ఏపీ.ఎస్.బి సి లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ మరియు డిస్టర్లరీస్, బ్రేవరీస్ కమిషనర్ నిశాంత్ కుమార్ ,రాష్ట్ర ఎన్ఫోర్స్మెంట్, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డైరెక్టర్ రాహుల్ దేవ్ శర్మ లను అనంతపురంలోని సప్తగిరి సర్కిల్ లో ఉన్న అలెగ్జాండర్ హోటల్లో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చంలను అందించి ఘన స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి. ఇతర అధికారులు.

## వరసిద్ధి వినాయక స్వామి వారిని దర్శించుకున్న ఎంపి కేశినేని శివనాథ్

కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు



**అంకుశం న్యూస్ చిత్తూర్ ఏప్రిల్ 10:** కాణిపాకం : విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) చిత్తూరు జిల్లాలోని పూతలపట్టు నియోజకవర్గంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానంలోని స్వామి వారిని గురువారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. తన సతీమణి కేశినేని జానకీ లక్ష్మీ, కుమారుడు వెంకట్ తో కలిసి శ్రీవరసిద్ధి వినాయక స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. వీరికి ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి స్వామివారి దర్శనం కల్పించారు. అనంతరం ఆస్థాన మండపం నందు స్వామి వారి శేష వస్త్రము, తీర్థ ప్రసాదాలు, స్వామి వారి చిత్రపటాన్ని అందజేశారు. వేద పండితులు, వేద మంత్రోచ్చారణలతో ఆశీర్వదించారు. దేశంలోనే విఘ్నేశ్వరుడి ఆలయాలలో ఎంతో ప్రసిద్ధమైన, వెయ్యేళ్ల చరిత్ర వున్న కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామివారిని కుటుంబసమేతంగా దర్శించుకోవటం ఎంతో ఆనందంగా వుందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర ప్రజలు బాగుండాలని ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) ప్రార్థించినట్లు తెలిపారు.


## సాయి తేజా స్కూల్ వార్షికోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే నల్లమిల్లి, సినీ నటుడు గౌతంరాజు



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ ఏప్రియల్ 10:** విద్యార్థులను అన్ని విధాలా తీర్చిదిద్దడంలో సాయితేజా ఓ ప్రత్యేకత ఉందని నాటి సూర్య నారాయణరెడ్డి నుండి నేటి సందీప్ రెడ్డి వరకు అనుక్షణం విద్యార్థులలో దాగివున్న ప్రతిభను వెలికి తీయడంలో .. ఎనలేని కృషి చేస్తున్నారని వాళ్ల ప్రదర్శించినద్వారా కనపడతుందని ఆయన అన్నారు. భారతదేశ ఔన్నత్యాన్ని, గొప్పతనాన్ని సాటి చెబుతూ సైనికులు ఈ దేశాన్ని ఏ విధంగా రక్షిస్తున్నారో విశదపరుస్తూ విద్యార్థులు ఓ రూపకాన్ని ప్రదర్శించారని కానీ దానిని చూసి చప్పట్ల వరకే పరిమితం చేస్తున్నామని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. మండపేట నియోజకవర్గం రాయవరం మండలం రాయవరం గ్రామంలో సాయి తేజ విద్యానికేతన్ స్కూల్ ఛైర్మన్ సందీప్ రెడ్డి అధ్యక్షతన జరిగిన 28 వ వార్షికోత్సవ వేడుకలో అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నల్లమిల్లి మాట్లాడుతూ స్వామి వివేకానంద చెప్పినట్టుగా శ్రమను మించిన ఆయుధం మరొకటి లేదని శ్రమే నీ ఆయుధమైతే విజయం నీ వశం అవుతుందని ఆయన చెప్పారని అన్నారు. కార్యక్రమంలో డాక్టర్ జి ఎస్ ఎన్ రెడ్డి, ఎస్ బి ఎస్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ సత్తి బుల్లి స్వామి రెడ్డి, ప్రముఖ సినీ హాస్య నటుడు గౌతంరాజు,వెలగల పణికృష్టారెడ్డి, సత్తి దేవదాన రెడ్డి(బాబా), ఆర్.నాగు, ఎంపీపీ నౌడు వెంకటరమణ, మాజీ ఎంపిపి సిరివరపు శ్రీనివాసరావు, పడాల కమలా రెడ్డి,చాట్రాతి రాంభాబు, ఎన్ డి ఏ నేతలు పాల్గొన్నారు

## పోతుకుంట జడ్ పి హైస్కూల్ లో స్పెషల్ డ్రైవ్ చేపట్టిన ఉపాధ్యాయులు

**అంకుశం న్యూస్ ధర్మవరం ఏప్రిల్10:**



ప్రభుత్వ స్కూల్స్ లో తమ పిల్లలను చదివించాలని ప్రయివేట్ చదువులు వ్యయం తో కూడుకున్నవి కనుక తల్లి తండ్రులు కాస్త ఆలోచించాలని ప్రిన్సిపాల్ లక్ష్మి కాంత రెడ్డి, లెక్చరర్ లు రామాంజినా రెడ్డి, మల్లికార్జున్, ప్రభాకర్, పెద్దన్న, ఇక్రమ్ భాష తదితరులు పాల్గొని ప్రభుత్వ పాఠశాల లలో చదివించడం ఎంతో ప్రయోజనం అంటూ తమ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాల లకే పంపించాలని ప్రయివేటు చదువులు వద్దని వారు అన్నారు.

## పోలీసు పిల్లలకు
# నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యం





**- జిల్లా ఎస్పీ పి.జగదీష్**

**- ఘనంగా... పోలీస్ రక్షక్ ప్రీ - ప్రైమరీ స్కూల్ మూడవ వార్షికోత్సవం వేడుకలు**

**అంకుశం క్రైమ్ ప్రతినిధి అనంతపురం ఏప్రిల్ 10:** అనంతపురం జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలోపోలీసు పిల్లలకు మెరుగైన సౌకర్యాలతో పాటు నాణ్యమైన విద్య అందించడమే జిల్లా పోలీసుశాఖ లక్ష్యమని జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ వెల్లడించారు. స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో ఈరోజు పోలీస్ రక్షక్ ప్రీ - ప్రైమరీ స్కూల్ మూడవ వార్షికోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ జగదీష్ పాల్గొని ప్రసంగించారు. పిల్లల అభివృద్ధిలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పాత్ర కీలకమన్నారు. ప్రయివేట్ పాఠశాలల కంటే మెరుగ్గా ఇక్కడ పాఠశాలను నిర్వహించడం జరుగుతోందన్నారు. విద్యతో పాటు సైకర్యాలు కూడా మెరుగ్గానే ఉన్నాయన్నారు. ఆర్డీటీ వారి సహకారంతో స్పానిష్ లాంగ్వేజ్ కూడా అదనంగా పిల్లలకు నేర్పిస్తున్నామన్నారు. చిన్న వయస్సులో అయితే మంచిగా నేర్చుకుని మంచి భవిష్యత్తుకు బాటలు వేసుకునే వీలుంటుందన్నారు. చదువులతో పాటు పిల్లలకు ఆటలు ముఖ్యమన్నారు. బాల్యం నుండే చదువుతో పాటు క్రీడలు, ఆటలకు అలవాటు పడేలా ఇటు ఉపాధ్యాయులు... అటు తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ స్కూలు పిల్లలకు వితరణగా వంద సెట్లు ప్రకారం డిజిటల్ స్లేట్స్, క్రేయన్స్ , పెన్సిల్స్ , పెన్స్ , నోట్క బుక్స్ ఈసందర్భంగా అందజేసిన డిస్కవరీ అనంతపురం సంస్థ నిర్వాహకులు అనిల్ ను జిల్లా ఎస్పీ జగదీష్ అభినందించారు. డిజిటల్ స్లేట్స్ వల్ల పిల్లలకు ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని ఎస్పీ వివరించారు. అంతేకాకుండా... జిల్లాలోని అన్ని పోలీసు స్టేషన్లలో హెల్మెట్ బ్యాంకు ఏర్పాటుకు డిస్కవరీ అనంతపురం సంస్థ నిర్వాహకులు అనిల్ ముందుకు రావడం ముదావహమన్నారు. ప్రతీ పోలీసు స్టేషన్లో 15 హెల్మెట్లు ప్రకారం అందుబాటులో ఉంచడం... పోలీసు స్టేషన్ నుండీ బయట విధులకు వెళ్లే సమయంలో సదరు హెల్మెట్ బ్యాంకులోని హెల్మెట్లను ధరించి తిరిగి చేరుకున్నాక పోలీసు స్టేషన్లో ఉంచే విధంగా చర్యలు తీసుకున్నారు. జిల్లా పోలీసుశాఖకు వితరణగా సేవలు అందిస్తున్న డిస్కవరీ అనంతపురం సంస్థ నిర్వాహకులు అనిల్ ను... పోలీస్ రక్షక్ ప్రీ - ప్రైమరీ స్కూల్ స్పానిష్ టీచర్ మరియు స్కూలు సిబ్బందిని అభినందించడమే కాకుండా ఎస్పీ గారు సన్మానించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు డి.వి.రమణమూర్తి, ఇలియాజ్ బాషా (ఏ.ఆర్ )... డీఎస్పీలు వెంకటేశులు, రవిబాబు, శ్రీనివాస్, నీలకంఠేశ్వరరెడ్డి (ఏ.ఆర్) , సి.ఐ లు ధరణీకిశోర్, క్రాంతికుమార్, డిస్కవరి అనంతపురం సంస్థ నిర్వాహకులు అనిల్, దేవానంద్, ఆర్ ఐ లు పవన్ కుమార్ , మధు, రాముడు, జిలాలా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్ నాథ్, సుధాకర్ రెడ్డి, గాండ్ల హరినాథ్, లక్ష్మీనారాయణ, పిల్లల తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది పాల్గొని పిల్లలను ఆశీర్వదించారు.

## శ్రీ లలిత నాట్య కళానికేతన్ వారు
# గిన్నిస్ వరల్డ్ రికార్డ్ కైవసం

**అంకుశం న్యూస్ ధర్మవరం ఏప్రిల్ 10:** ధర్మవరం పట్టణంలోని బ్రాహ్మణ వీధిలో గల శ్రీ లలిత నాట్య కళానికేతన్ గురువులు బాబు బాలాజీ తోపాటు 12 మంది శిష్యులకు గిన్నిస్ వరల్డ్ రికార్డును కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా గురువు బాబు బాలాజీ మాట్లాడుతూ ఈనెల 10వ తేదీ అనగా గురువారం హైదరాబాద్ కోటి లోని తెలంగాణ సారస్వత పరిషత్ లో భారత్ అకాడమీ వారు 2023లో నిర్వహించిన గిన్నిస్ వరల్డ్ రికార్డ్ కార్యక్రమంలో పేర్లు నమోదు అయిన వారికి గిన్నిస్ వరల్డ్ రికార్డులను మాకు గురువారం అందజేయడం జరిగిందని వారు తెలిపారు. నాతోపాటు 12 మంది శిష్యులకు వచ్చిన గిన్నిస్ రికార్డ్స్ పత్రాలను కూచిపూడి ప్రసిద్ధ గురువులు శేషుబాబు, సినీ, సీరియల్ నటి జ్యోతి రెడ్డి చేతుల మీదుగా అందుకోవడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా బాబు బాలాజీ కుమార్తె రామా లాలిత్య ఇదే వేదిక మీద సినీ నటి జ్యోతి రెడ్డి చేతుల మీదుగా గిన్నిస్ వరల్డ్ రికార్డును కూడా అందుకోవడం సంతోషదాయకమని తెలిపారు. శ్రీ లలిత నాట్య కళానికేతన్ సంస్థ ద్వారా గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సాధించిన శిష్యులలో రామ లాలిత్య, ఉమా ప్రియా, తనులత, హ షిత, వేద ప్రజ్ఞ, లీలా మాధవి, జాహ్నవి, వైష్ణవి, అదిత్రీ, ఉదయశ్రీ, సహస్ర ఉన్నారని తెలిపారు. ఇటువంటి అవకాశం రావడం మా సంస్థ ద్వారా మాకు మా చిన్నారులు




సహాయ సహకారాలు అందిస్తూ, సంస్థకు ఒక మంచి గుర్తింపు రావడం అందరి ఆశీస్సులు అని వారు తెలిపారు. ఈ గిన్నిస్ వరల్డ్ రికార్డ్ రావడం మాకు ఎంతో సంతృప్తిని, సంతోషాన్ని ఇచ్చిందని, ఇది కళాఖండానికి అంకితమిస్తున్నట్లు వారు తెలిపారు. అనంతరం తెలంగాణ సారస్వత పరిషత్ నిర్వాహకులు గురువు బాబు బాలాజీని ఘనంగా సన్మానించారు.

## పోతుకుంట గ్రామంలో
# ఆర్. ఓ ప్లాంట్‌కు భూమిపూజ !

**అంకుశం న్యూస్ ధర్మవరం ఏప్రిల్ 10:** ఆరోగ్య శాఖ మంత్రి వై.సత్య కుమార్ యాదవ్ సహకారంతో, సంస్కృతి సేవాసమితి ఆధ్వర్యంలో ధర్మవరం నియోజకవర్గంలోని పోతుకుంట గ్రామంలో రివర్స్ ఆస్మోసిస్ (R.O) ప్లాంట్‌ను ఏర్పాటు చేయడం జరుగుతోంది. ఈ సందర్భంగా గురువారం గ్రామంలో అంగరంగ వైభవంగా భూమిపూజ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి మంత్రి నియోజకవర్గ ఇన్‌చార్జ్ హరీష్ బాబు ముఖ్య అతిథిగా హాజరై, భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామ ప్రజలకు పరిశుద్ధమైన త్రాగునీరు అందించడం మంత్రి గారి ముఖ్య లక్ష్యం. వారి మార్గదర్శకత్వం, అహర్నిశ కృషి వల్లే ఈ మంచి పని కార్యరూపం దాల్చింది అని పేర్కొన్నారు. ఈ R.O ప్లాంట్ ద్వారా గ్రామంలో త్రాగునీరు సమస్యకు శాశ్వత పరిష్కారం లభించనుందని, ప్రజల ఆరోగ్య పరిరక్షణలో ఇది ఒక ముఖ్యమైన మైలురాయి, గ్రామస్తులు మంత్రి గారి సహకారానికి మరియు సంస్కృతి సేవాసమితికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసి, ఈ శుద్ధి నీటి ప్లాంట్ ద్వారా తమ ఆరోగ్య భద్రతకు తోడ్పాటు లభిస్తుందన్న నమ్మకంతో హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు గ్రామాన్ని మరింత పురోగతిపథంలో నడిపించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పోతుకుంట రాజు, జయరాం, సూరి, బిల్లే శ్రీనివాసులు, సుబ్బారావు పేట పవన్ కుమార్ రెడ్డి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



### పుట్టపర్తి నియోజకవర్గ టిడిపి కార్యకర్తలను
### పరామర్శించిన మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి

**అంకుశం న్యూస్ పుట్టపర్తి ఏప్రిల్ 10:** శ్రీ సత్య సాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గం లోని తెలుగుదేశం పార్టీఅనంతపురం సవేరా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పుట్టపర్తి నియోజకవర్గ టిడిపి కార్యకర్తల కుటుంబాలను మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పరామర్శించారు. నియోజకవర్గంలోని ఆమడగూరు మండలం ఆకులోల్లపల్లి గ్రామానికి చెందిన ముత్తిరెడ్డి ఆయన కుమారుడు విశ్వనాథరెడ్డి తోపాటు అయన కుటుంబ సభ్యులు ఆస్తి విషయంలో ఇతరులు దాడి చేయడంతో వారు తీవ్రంగా గాయపడ్డారు.వారినీ మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి గురువారం సవేరా ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు. వారికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. అదే విధంగా బుక్కపట్నం మండల కేంద్రానికి చెందిన ఎస్సీ నరసింహులు కిడ్నీ సమస్యతో బాధపడుతుండటంతో ఆతన్ని పరామర్శించారు .అతనికి మెరుగైన వైద్య చికిత్సలు అందించాలని వైద్యులకు సూచించారు .అన్ని విధాలుగా అండగా ఉంటామని ఆ కుటుంబానికి భరోసా ఇచ్చారు. మాజీ మంత్రితో పాటు ఆమడగూరు, బుక్కపట్నం టిడిపి నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



### విద్యార్థుకు నోటు బుక్స్ పంపిణీ చేసిన మంత్రి తండ్రి సత్యం

విద్యారంగానికి కూటమి ప్రభుత్వం కృషి




**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ ఏప్రియల్ 10:** విద్య రంగానికి కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం అన్నారు. రామచంద్రపురం కృత్తివెంటి పేర్రాజు పంతులు ప్రభుత్వ జాతీయ జూనియర్ కళాశాలలో కూటమి ప్రభుత్వం ఈ విద్యా సంవత్సరం నుంచి ముందుగానే ఉచితంగా అందజేస్తున్న నోటు పుస్తకాలను కూటమి పార్టీ నాయకులు, సత్యం ఫౌండేషన్ అధినేత వాసంశెట్టి సత్యం చేతుల మీదుగా గురువారం ఉదయం కళాశాలలో పంపిణీ చేశారు. మొత్తం 299 మంది ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు గాను ఒకొక్కరికి ఆరు రూల్స్ నోట్ పుస్తకాలు, ఆరు తెల్లకాగితాల నోటు పుస్తకాలు అందజేయడం జరిగింది. వీరిలో 157 మంది జనరల్ ఎంపీసీ, బైపిసి, సిఇసి, హెచ్ఈసి విద్యార్థులు కాగా 142 మంది ఒకేషనల్ విద్యార్థులకు ఈ పంపిణీ జరిగింది. కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ ఏ వీరన్న ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మేడిశెట్టి శేషారావు, కంచుమర్తి బాబురావు, సిరిగినీడీ దుర్గ ప్రసాద్, గ్రంథాలయ అధికారి నిమ్మకాయల చక్రధర్, పిడి జంపని రఘురాం ఇతర అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### సీతారాముల కల్యాణానికి కోటి తలంబ్రాలు సమర్పణ






**అంకుశం న్యూస్ కడప ఏప్రిల్ 10:** ఒంటిమిట్టలో శుక్రవారం జరగనున్న శ్రీ సీతారాముల కల్యాణానికి తూర్పుగోదావరి జిల్లా కోరుకొండకు చెందిన శ్రీకృష్ణ చైతన్య సంఘం అధ్యక్షుడు శ్రీ కళ్యాణ అప్పారావు ఆధ్వర్యంలో గోటితో ఒలిచిన కోటి తలంబ్రాలను గురువారం సమర్పించారు. మొత్తం 120 కిలోల బరువైన ఈ తలంబ్రాలను ఆలయం వద్ద సూపరింటెండెంట్ శ్రీ హనుమంతయ్య, అర్చకులు శ్రీ శ్రావణ్ కుమార్ సమక్షంలో అందించారు. ఈ తలంబ్రాల కోసం మూడు నెలల పాటు వరిని ప్రత్యేకంగా పండించి ఆంధ్ర, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, కేరళ ఢిల్లీ రాష్ట్రాలకు చెందిన భక్తులు ఎంతో భక్తిభావంతో మూడు నెలల పాటు గోటితో ఒలిచి సిద్ధం చేశారు. ఈ సంఘం ఆధ్వర్యంలో 14 ఏళ్లుగా భద్రాద్రి రామునికి, మూడు ఏళ్లుగా అయోధ్యకి, 8 ఏళ్లుగా ఒంటిమిట్ట రామునికి కల్యాణోత్సవం సందర్భంగా అందజేస్తున్నామని శ్రీ కళ్యాణ అప్పారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో టెంపుల్ ఇన్‌స్పెక్టర్ నవీన్, ఇతర అధికారులు, విశేషసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

### సీతారాములను తాకిన సూర్యకిరణాలు

**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ ఏప్రియల్ 10 :** స్థానిక పాత ఊరులోని తేతలి రామిరెడ్డి సత్తి పోతారెడ్డి రామాలయంలో గురువారం ఉదయం 6:20 నిమిషములకు సీతారాముల విగ్రహాలను తాకిన సూర్యకిరణాలు నేటికీ శ్రీరామనవమి ఉత్సవాలు మొదలుపెట్టి ఐదో రోజు జరుగుతున్న శుభదినంలో స్వామి వారిపై ఈ కిరణాలు ప్రసరించడంతో భక్తులు దర్శించుకుని మహా అద్భుతంగా వర్ణించు - కుంటున్నారు. అనంతరం ఆలయ అర్చకులు వేదాంతం భాస్కరాచార్యులు సాయి తేజ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి ఉత్సవ మూర్తులను సన్నాయి మేళాలతో బ్రాహ్మణ రేవు వద్ద శ్రీ చక్ర స్నానం నిర్వహించారు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



### మంత్రి కొల్లు రవీంద్రని కలిసిన మహిళా నేత

**అంకుశం న్యూస్ ధర్మవరం ఏప్రిల్ 10:** గురువారం పరిటాల స్వగృహమునందు రాష్ట్ర ఎక్సయిజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ని మరియు రాప్తాడు ఎమ్మెల్యే శ్రీమతి పరిటాల సునీత మర్యాదపూర్వకంగా కలిసిన హిందూపురం పార్లమెంటు సోషల్ మీడియా కోఆర్డినేటర్ హేమలత భాయి. ఈ సందర్భంగా మంత్రి కి పలు సమస్యల వినతి పత్రం అందజేసినట్లు ఆమె తెలియజేసారు..

